# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## **ప్రాంతీయ వార్తలు**

**తేది : 10-10-2025** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం ఈ రోజు సమావేశం కానుంది.**
2. **పారదర్శకమైన పాలనకు సమాచార హక్కు చట్టం –ఆర్టీఐ ఉపయోగపడుతుందని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ పేర్కొన్నారు.**
3. **ఆంధ్రప్రదేశ్ లో స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.**
4. **విదేశాల్లో పనిచేసేలా యువతకు తగిన నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు.**
5. **ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని ఈ రోజు నిర్వహిస్తున్నారు.**

==========================

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం ఈ రోజు సమావేశం కానుంది. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జరిగే ఈ సమావేశంలో రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి, రాజధాని ప్రాంత ప్రాధికార సంస్థ – సీఆర్డీఏ సమావేశ నిర్ణయాలతో పాటు పలు అంశాలపై చర్చించి ఆమోదించనుంది. అమరావతిలో రాజ్ భవన్ నిర్మాణం, మంగళగిరి, తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూగర్భ డ్రైనేజీ నిర్మాణానికి నిధులు, రాజధాని ప్రాంతంలో కన్వెన్షన్ సెంటర్ల నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

-------------------------

పారదర్శకమైన పాలనకు సమాచార హక్కు చట్టం –ఆర్టీఐ ఉపయోగపడుతుందని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన ఆర్టీఐ వారోత్సవాల్లో గవర్నర్ నిన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్టీఐ అమలులోకి వచ్చి 20 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా తెలంగాణ సమాచార కమిషన్ హ్యాండ్‌బుక్, న్యూస్‌లెటర్‌ని ఆవిష్కరించారు. ఆర్టీఐ దరఖాస్తులను సమర్థంగా పరిష్కరించినందుకు పలు జిల్లాలకు, అధికారులకు అవార్డులను ప్రదానం చేశారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ. . ప్రజలకు జవాబుదారీగా ఉండే ప్రభుత్వ పాలనలో ఎటువంటి గోప్యత అవసరం లేదని వ్యాఖ్యానించారు.

-------------------------

ఆంధ్రప్రదేశ్ లో స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తున్నామని మైనార్టీ సంక్షేమ

శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. నంద్యాల నిర్వహించిన కార్యక్రమంలో స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి నిన్న పంపిణీ చేశారు. స్మార్ట్ కార్డుల ద్వారా రేషన్ సమాచారం మొబైల్ లోనే చూసుకోవచ్చని, నెలనెలా రేషన్ సరుకులు ఏం తీసుకున్నామనేది తెలుసుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన తెలియజేస్తూ,

వాయిస్ 23 సెకన్లు

---

ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య, ఆరోగ్యం, పోషణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కృషి చేస్తోందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. గురుకులాలు, ఎస్సి సంక్షేమ వసతి గృహాల్లో సురక్షిత తాగునీరు కేంద్రాల ఏర్పాటుపై టాటా ట్రస్ట్ ప్రతినిధులు అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రితో నిన్న సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్డీయే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాంఘిక సంక్షేమ శాఖలో అనేక మార్పులు తీసుకొచ్చామన్నారు. పేద విద్యార్థుల అభ్యున్నతే తమ ప్రభుత్వ లక్ష్యమని విద్య, సంక్షేమంతో వారి ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు.

---

ప్రకాశం జిల్లా ఒంగోలులోని స్థానిక కళాశాలలో నిర్వహించిన అంతరిక్ష వారోత్సవాల ముగింపు కార్యక్రమంలో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో శాస్త్రవేత్త లీలా నాగ శ్రీనివాస్ నిన్న పాల్గొన్నారు. వారోత్సవాల నిర్వహించిన క్విజ్, చిత్రలేఖను, పోస్టర్ పెయింటింగ్ పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా లీలా నాగ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఒంగోలులో నిర్వహించిన అంతరిక్ష వారోత్సవాల ప్రదర్శనకు ప్రజలు,విద్యార్థుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. యువత, విద్యార్థుల్లో అంతరిక్ష విజ్ఞాన రంగంపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ వారోత్సవాలను నిర్వహించామని తెలుపుతూ,

వాయిస్ 31 సెకన్లు

---

విదేశాల్లో పనిచేసేలా యువతకు తగిన నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ అధికారులను ఆదేశించారు. గుంటూరు జిల్లా ఉండవల్లిలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ శాఖపై మంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాబోయే ఐదేళ్లలో లక్ష బ్లూకాలర్ ఉద్యోగాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. నర్సింగ్, ఐటీఐ, పాలిటెక్నిక్ విద్యార్థులకు ఆయా దేశాల భాషల్లో శిక్షణ ఇచ్చి, విదేశాల్లో ఉద్యోగాలు లభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

---

మానసిక సమస్యలపై అవగాహన పెంచడం కోసం ఈ రోజు ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం నిర్వహిస్తున్నారు. మానసిక ఆరోగ్యానికి సంబంధించిన ప్రపంచ సమాఖ్య చొరవతో ప్రతి ఏటా అక్టోబర్ 10వ తేదీన ఈ కార్యక్రమం జరుగుతోంది. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవాన్ని మొదటి సారిగా 1992వసంవత్సరం అక్టోబర్ 10వ తేదీన నిర్వహించారు. మానసిక ఆందోళన .., కుంగు బాటు .., ఫోబియా .., మానియా వంటి రుగ్మతలన్నీ మానసిక అనారోగ్యానికి చిహ్నాలు. మానసిక వైద్య నిపుణుల ద్వారా ఈ రుగ్మతలకు తగిన చికిత్స

పొందవచ్చు. అను నిత్యం యోగాభ్యాసం ద్వారా ఈ సమస్యలను అధిగమించవచ్చునని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

కాగా.. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆకాశవాణి విశాఖపట్నం ప్రాంతీయ వార్తా విభాగం రూపొందించిన ప్రత్యేక కార్యక్రమం ఈ ఉదయం 10 గంటలకు ప్రసారమవుతుంది.

---------------------------

మానసిక ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భాన్ని పురస్కరించుకుని మానసిక రుగ్మతల నియంత్రణలో అందరూ భాగస్వాములు కావాలని ఒక ప్రకటనలో తెలిపారు. ఆసుపత్రుల్లో వైద్య సేవలతో పాటు మానసిక సమస్యలు ఉన్న వారికి నిపుణులతో 'టెలీ కౌన్సెలింగ్' చేయించే వ్యవస్థను మరింత పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

---------------------------

కేంద్ర ప్రభుత్వం వస్తు సేవల పన్నులు – జిఎస్టీ తగ్గింపు ద్వారా ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించిందని బాపట్ల పార్లమెంటు సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ అన్నారు బాపట్ల జిల్లా చీరాల ప్రభుత్వాసుపత్రిలో నిర్వహించిన సూపర్ జిఎస్టీ – సూపర్ సేవింగ్స్ అవగాహనా కార్యక్రమంలో ఆయన నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ,

వాయిస్ 32 సెకన్లు

---------------------------

దక్షిణ ఒడిశా నుండి మన్నార్ గల్ఫ్ వరకు ఉన్న ద్రోణి కోస్తా ఆంధ్రప్రదేశ్, రాయలసీమ మీదుగా కొనసాగుతోందని . అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. దీని ప్రభావంతో... ఆంధ్రప్రదేశ్లోని పలు జిల్లాల్లో రానున్న మూడు రోజులపాటు ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ కేంద్రం అధికారి బి. శేఖర్ పేర్కొంటూ..

..వాయిస్.. 30 సెకన్లు

తెలంగాణలోని పలు జిల్లాల్లో రానున్న మూడు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

---------------------------

వన్డే ప్రపంచ కప్‌లో భాగంగా విశాఖపట్టణం వేదికగా భారత్, దక్షిణ ఆఫ్రికా జట్ల మధ్య నిన్న జరిగిన క్రికెట్ మ్యాచ్ లో 3 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికా విజయం సాధించింది.

టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ 49.5 ఓవర్లలో 251 పరుగులకు ఆలౌటైంది. అనంతరం బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 48.5 ఓవర్లలో 7 వికెట్లకు 252 పరుగులు చేయడంతో 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

=====================